క్లుప్తంగా

ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



మంత్రి ఉత్తమ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో ఇరిగేషన్, సివిల్ సప్లయ్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అలుగుబెల్లి రవీందర్‌రెడ్డి, నక్క మట్టయ్య, కటికం వేణు, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం



ప్రచారం చేస్తున్న ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞాన వేదిక కమిటీ సభ్యులు

గరిడేపల్లి : ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా మండల కేంద్రంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞాన వేదిక కోదాడ కమిటీ ఆధ్వర్యంలో కోదాడ కమిటీ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వంగాల మహేష్, బుద్దా వీరన్న, బుద్దా సిరి, ముత్తవరపు శైలజ, జాస్తి శివరామకృష్ణ, చల్లా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప సన్నిధానంలో నాగసాధువుల పూజలు



నాగసాధువుల నుంచి ఆశీర్వాదం తీసుకుంటున్న మాలధారులు

కోదాడరూరల్ : గత తొమ్మిదేళ్లుగా మాలధారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని హరిద్వార్‌కు చెందిన నాగసాధువులు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్‌లో గల గాలి రమేష్‌నాయుడు అయ్యప్ప సన్నిధానంలో మాలధారులకు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సన్నిధానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, బర్మావత్ సీతారాం సింగ్, గడ్డం సూర్యారెడ్డి, పట్టా నాగరాజు, రంగారావు, మాలధారులు ఉన్నారు.

అభయాంజనేయస్వామి ఆలయంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలోని అభయాంజనేస్వామి ఆలయంలో మంగళవారం భక్తులకు అన్నదానం చేశారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో దాతలు వెన్న సీతారాములు, కందిబండ నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, కొల్లు వీరయ్య, ఆలయ కమిటీ అధ్యక్షుడు జూకూరి అంజయ్య, ఆలయ కమిటీ కార్యదర్శి కోట తిరపయ్య, నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

మునగాల : మండలంలోని కృష్ణానగర్ గ్రామంలో మంగళవారం సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ గ్రామ నూతన కమిటీని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆరె రామకృష్ణారెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా కొరివి రవి, ఉపాధ్యక్షుడిగా నూకబత్తిని చెన్నకేశవరావు, కార్యదర్శిగా గుండ్లపల్లి వెంకటరెడ్డి, సహాయ కార్యదర్శిగా సురగాని వెంకట్రాములు, కోశాధికారిగా మాతంగి గుర్వయ్య, ఈసీ సభ్యులుగా నూకబత్తిని భిక్షం, పసుపురాల సత్యం, అమరోజు లింగయ్య, తిరుమల అంజయ్యను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ నాయకులు నరాల రుక్మారావు, లచ్చుమళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాపాలన

- కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి



కోదాడలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి



నేరేడుచర్ల: దరఖాస్తుల స్వీకరణను పరిశీలిస్తున్న ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి

కోదాడ : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. మంగళవారం కోదాడ పట్టణ పరిధిలోని 9వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలకు అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్, వార్డు కౌన్సిలర్ మధార్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులు దరఖాస్తు చేసుకోవాలి: ఆర్డీఓ

నేరేడుచర్ల : అర్హులైన ప్రతిఒక్కరూ ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మేడారం, వైకుంఠాపురం గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, మండల ప్రత్యేక అధికారి, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారిని జ్యోతిపద్మ, తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీఓ విజయకుమారి, డిప్యూటీ తహసీల్దార్ ప్రవంతి, సర్పంచ్ స్వాతి ఉన్నారు.

నేరేడుచర్ల మున్సిపాలిటీలో..

మున్సిపాలిటీలోని 9, 10 వార్డుల్లో మంగళవారం ప్రజాపాలనలో ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి పాల్గొని దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. 10వ వార్డులో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, కౌన్సిలర్లు అమరారపు లలితభరత్, సుగుణ, నాగయ్య, సాయి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రజా సంక్షేమానికే ప్రజాపాలన

గరిడేపల్లి : ప్రజా సంక్షేమానికే ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తోందని ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు కీతవారిగూడెం, రంగాపురం, కోదండరాంపురం గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కీతవారిగూడెంలో పలువురు తెలంగాణ ఉద్యమకారులు ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వనజ, తహసీల్దార్ కవిత, ప్రత్యేక అధికారులు శ్రీనివాస్, సంతోష్, ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి, డీటీ మానిక, ఏపీఓ సురేష్, సర్పంచ్‌లు సీతారాంరెడ్డి, జ్యోతి, కడియం స్వప్న, సురేష్‌కుమార్, త్రిపురం నిరంజన్‌రెడ్డి, రంగనాథ్, నర్సిరెడ్డి, సైదాబీ, రాజమహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి : కమిషనర్

హుజూర్‌నగర్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని 7, 8, 23, 24 వార్డుల్లో ప్రజాపాలన వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. మొత్తం 1,536 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కౌన్సిలర్లు, అధికారులు, ఇన్‌చార్జ్‌లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

చింతలపాలెం మండలంలో..

చింతలపాలెం మండలంలోని దొండపాడు, చింతలపాలెం, గుడిమల్కాపురం, తమ్మారం గ్రామాలలో మంగళవారం ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా 5,431 మంది లబ్ధిదారులు వివిధ పథకాల కోసం దరఖాస్తులు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

పాలకవీడు : ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎంపీపీ భూక్యా గోపాల్ అన్నారు. మంగళవారం మండలంలోని జాన్‌పహాడ్ గ్రామంలో జరిగిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మాళోతు బుజ్జిమోతీలాల్, ప్రత్యేకాధికారి శంకర్, ఎంపీఓ దయాకర్, శ్రీకాంత్, విద్యుత్ సబ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, నాయకులు ఎస్‌వి సుబ్బారావు, పేరూరి నాగయ్య, జ్యోతి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

మఠంపల్లి : ప్రజాపాలనకు సద్వినియోగం చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి, తహసీల్దార్ మంగ, ఎంపీడీఓ జానకిరాములు కోరారు. మంగళవారం మండలంలోని చౌటపల్లి, బక్కమంతులగూడెం తదితర గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామ సభలలో వారు పాల్గొని దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. కార్యక్రమాలలో ఎంపీఓ ఆంజనేయులు, సర్పంచ్‌లు విజయకుమారివెంకటరెడ్డి, కృష్ణవేణినరేష్, ఎంపీటీసీలు సైదమ్మ, నాగిరెడ్డి, ఎల్లారెడ్డి, గోవిందరెడ్డి, రామిరెడ్డి, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

కోదాడ మండలంలో..

కోదాడరూరల్ : ప్రజాపాలన కార్యక్రమంలో ఐదు గ్యారంటీ పథకాలకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని జెడ్పీటీసీ మండలపు కృష్ణకుమారి, కూచిపూడి ఎంపీటీసీ శంకరశెట్టి కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని కూచిపూడి, కూచిపూడితండా, కాపుగల్లు, గుడిబండలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ సాయాగౌడ్, ఎంపీడీఓ విజశ్రీ, ఏడీఏ వాసు, ఏఓ రజిని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ అలివేలుమంగమ్మ, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మేళ్లచెరువు మండలంలో..

మేళ్లచెరువు : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జ్యోతి, ఎంపీపీ పద్మసైదేశ్వరరావు కోరారు. మంగళవారం మండలంలోని కందిబండ, రేవూరు గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఎంపీడీఓ ఇసాక్‌హుస్సేన్, ఏఓ శ్రీనివాస్‌గౌడ్, ఏపీఎం శ్రీనివాస్, కార్యదర్శులు, సర్పంచ్‌లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు

నడిగూడెం : అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని సాంఘిక సంక్షేమ శాఖ స్థాయి సంఘం చైర్మన్, జెడ్పీటీసీ సభ్యురాలు బాణాల కవిత అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు, వేణుగోపాలపురంలో ప్రజాపాలన గ్రామ సభను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వి.సతీష్‌కుమార్, తహసీల్దార్ హేమామాలిని, ఎంపీడీఓ ఎస్.డి.ఇమామ్, మండల వ్యవసాయాధికారి ఎం.రాజగోపాలరావు, ఏఈ సైదా, ఆర్‌ఐ గోపాలకృష్ణ, స్థానిక సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి, ఎంపీటీసీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజాపాలన కార్యక్రమం పరిశీలన

నడిగూడెం : మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మంగళవారం కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కౌంటర్లు, మౌలిక వసతులు పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ హేమామాలిని, వ్యవసాయాధికారి రాజగోపాలరావు, ఏఈ సైదా, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

నడిగూడెం మండలంలో..

నడిగూడెం : ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్ కోరారు. మంగళవారం మండల కేంద్రం, రామాపురంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు.

హుజూర్‌నగర్‌రూరల్ : ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ కోరారు. మంగళవారం మండలంలోని బూరుగడ్డ మాచవరంలో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణను ఎంపీడీఓ లావణ్యతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. సర్పంచ్‌లు షేక్ సలీమారంజాన్, షేక్ అలీపాషా, పరుశురాం, కార్యదర్శి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



గరిడేపల్లి : ప్రజాపాలన గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ సుజాత



హుజూర్‌నగర్ : ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరిస్తున్న కమిషనర్ శ్రీనివాసరెడ్డి

వేణుగోపాలస్వామికి వైభవంగా పల్లకీసేవ



స్వామివారి పల్లకీసేవ నిర్వహిస్తున్న పూజారులు, భక్తులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి మంగళవారం తిరుప్పావడి, పల్లకీ సేవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారిని, స్వామివారిని తులసి, పూలమాలలతో అలంకరించారు. శ్రీ విష్ణు సహస్రం, గోదా, రామానుజ అష్టోత్తరాలతో పూజలు చేశారు. తిరుప్పావై సేవాకాలాన్ని మహిళా భక్తులు వీనుల విందుగా పాడారు. మంగళాశాసనం, నీరాజన మంత్రపుష్పం అనంతరం తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు. సాయంత్రం ఉభయదేవేరులైన రుక్మిణి సత్యభామ సమేతుడై వేణుగోపాలస్వామి వారిని పల్లకీ సేవతో ఆలయ ప్రదక్షిణ గావించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు, అధికారులు, ధర్మకర్తలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర సంబరాలు



స్పందన కళాశాలలో కేక్ కట్ చేస్తున్న కరస్పాండెంట్ కట్టా ప్రవీణ్‌రెడ్డి

నేరేడుచర్ల : పట్టణంలోని స్పందన జూనియర్ కళాశాలలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ప్రవీణ్‌రెడ్డి కేక్ కట్ చేశారు. కాగా, విద్యార్థినులు ముగ్గులు వేయగా, ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యడవల్లి వెంకటరెడ్డి, అధ్యాపకులు శ్రీధర్, నాగప్రసాద్, ఆంజనేయులు, సతీష్, శ్రీనివాసాచారి, నాగమ్మ తదితరులు ఉన్నారు.

బియ్యం అందజేత

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఎన్‌ఎస్పీ క్యాంపులో ఉన్న జీపీ‌ఆర్ అనాథ పిల్లల ఆశ్రమానికి ఓపెన్ ఐస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మంగళవారం 100 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా పిల్లలచేత కేక్ కటింగ్ చేయించి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

అయోధ్య రామాలయ అక్షింతలు పంపిణీ



నేరేడుచర్లలో అయోధ్య రామమందిర అక్షింతలు పంపిణీ చేస్తున్న సభ్యులు



హుజూర్‌నగర్‌లో..

నేరేడుచర్ల : శ్రీరామ జన్మభూమి అయోధ్యలో వేద మంత్రోత్సవాల మధ్య పూజలు అందుకున్న శ్రీరాముడి అక్షింతలను మంగళవారం శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో నేరేడుచర్లలో ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ సభ్యులు వేణుగోపాల్‌రెడ్డి, రాచకొండ శేఖర్ మాట్లాడుతూ అక్షింతల పంపిణీ దైవకార్యంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వర్‌రావు, సభ్యులు రాము, వనిత, కోటేశ్వర్‌రావు, సతీష్, మహాలక్ష్మి, భాగ్యలక్ష్మి, విశాలాక్షి తదితరులు ఉన్నారు.

అయోధ్య అక్షింతల శోభాయాత్ర

హుజూర్‌నగర్ : అయోధ్యలోని శ్రీరామ మందిరంలో పూజించిన బాలరామ స్వర్ణ అక్షింతల శోభాయాత్రను మంగళవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో అక్షింతల కలశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గడపగడపకు పంపిణీ చేశారు. అనంతరం శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ప్రతిఇంటికి అయోధ్య అక్షింతలు చేర్చాలని సంకల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పి.వాసుదేవరావు, కొండ హరీష్, పి.అశోక్, జనార్దన్, మహిళా భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలకు మహర్దశ



బూరుగడ్డలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న రైల్వే జోనల్ సభ్యుడు నాగన్న

హుజూర్‌నగర్‌రూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలకు మహర్దశ వచ్చిందని దక్షిణ మధ్య రైల్వే జోనల్ సభ్యుడు యరగాని నాగన్నగౌడ్ అన్నారు. మండలంలోని బూరుగడ్డ మాచవరంలో ఎంపీ నిధులు రూ.8 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ షేక్ సలీమారంజాన్‌తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం లిఫ్టులు, రోడ్లకు మరమ్మతులు చేయలేదని, దీంతో రైతులు ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో త్వరలో ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు చేయిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌డీసీఎంసీ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, ఎంపీడీఓ లావణ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, ఏఈ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వాసవీ, వనితా క్లబ్ సేవలు అభినందనీయం



విద్యార్థులకు స్టడీ చైర్స్ పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

నేరేడుచర్ల : వాసవీ, వనితా క్లబ్‌ల సేవలు అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 54 మంది విద్యార్థులకు నేరేడుచర్ల వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో రూ. 40 వేల విలువ గల స్టడీ చైర్స్‌ను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు అమరారపు లలిత భారత్, రణపంగ నాగయ్య, వాసవీ, వనితా క్లబ్‌ల జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, సభ్యులు అరుణకుమారి, భాగ్యలక్ష్మి, మహాలక్ష్మి, శోభ, శ్రీనివాస్‌రావు, శేఖర్, సైదయ్య, వెంకటేశ్వర్లు, కోటేశ్వర్‌రావు, సత్యనారాయణ, ఉపాధ్యాయులు రత్నకుమారి, పద్మావతి, సైదులు, శౌరీ, వెంకటేశ్వర్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

రికార్డుల పరిశీలన

కోదాడరూరల్ : మండలంలోని కూచిపూడితండా ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఈఓ సలీం షరీఫ్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎఫ్‌ఎల్‌ఎన్ కార్యక్రమ రికార్డులు పరిశీలించారు. అనతంరం మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు ఉన్నారు.

న్యూఇయర్ క్యాలెండర్లు, డైరీల ఆవిష్కరణ



హుజూర్‌నగర్ : క్యాంలెండర్, డైరీలను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నాయకులు



చిలుకూరు : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యులు

నడిగూడెం : మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాలలో మంగళవారం టీఎస్ యూటీఎఫ్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి, టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు జి.మోతీలాల్, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం వై.రమేష్, ఉపాధ్యాయులు వేణుగోపాలరావు, ఉమావతి, ప్రకాష్‌రెడ్డి, కనకం అక్షపతి, మీరా, ఓంకారయ్య, షాకీర్, తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లిలో..

గరిడేపల్లి : మండల కేంద్రంలో ప్రముఖ వ్యాపారవేత్త గెల్లి సతీష్ ముంద్రింపజేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, నర్సిరెడ్డి, లక్ష్మారెడ్డి, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం డైరీ, క్యాలెండర్‌ను మంగళవారం ఎంఈఓ సైదానాయక్‌తో కలిసి ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశాన్ని జయప్రదం చేయాలి

నేరేడుచర్ల : సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో ఈనెల 7వ తేదీన నిర్వహించబోయే టీఎస్‌యూటీఎఫ్ జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్‌కుమార్ అన్నారు. మంగళవారం నేరేడుచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు సైదులునాయక్, మండల శాఖ అధ్యక్షుడు వై.కృష్ణయ్య, మాధవి, నర్సింహారావు, వెంకటనర్సయ్య, వెంకటేశ్వర్‌రావు, రమేష్, అన్నపూర్ణ, నర్సకుమారి, రషీద్ ఖాన్, కృష్ణప్రసాద్, శ్రీనివాస్, జైహింద్, యాదయ్య తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో..

హుజూర్‌నగర్ : పట్టణంలోని పెన్షనర్ల సంఘం కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం డైరీ, క్యాలెండర్‌ను ఆ సంఘం నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెన్షనర్లు నూతన సంవత్సర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం నాయకులు మోహినుద్దీన్, వెంకటేశ్వరరావు, చంద్రశేఖర్, నారాయణరెడ్డి, వి.వెంకటేశ్వర్లు, ఎల్.వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, చంద్రయ్య, రత్నకుమార్, సైదులు, మోహన్‌రావు, ఎల్‌ఎస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో..

చిలుకూరు : చిలుకూరు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఆ సంఘం ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ సంఘం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘం సీనియర్ నాయకులు టీపీ జనార్దన్‌రావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు బచ్చయ్య, నక్కా శ్రీనివాసులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆర్.ధనమూర్తి, కేపీ.మంగ, పి.శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.నాగేశ్వరరావు, చందా శ్రీనివాస్‌రావు, టీవైఎల్‌ఎన్ స్వామి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



మేళ్లచెరువు : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ, యూటీఎఫ్ నాయకులు



నేరేడుచర్ల : టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సభ్యులు



నడిగూడెం : సిరిపురంలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు



గరిడేపల్లి : నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

సీపీఎం నాయకుడు మృతి

మఠంపల్లి : మండలంలోని చౌటపల్లి సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి, మండల సీనియర్ నాయకుడు ఐతగాని పెద్ద వెంకన్న (68) మంగళవారం మృతి చెందారు. ఆయన మృతదేహంపై సీపీఎం నాయకులు ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా, మండల నాయకులు పాండునాయక్, బాలునాయక్, జగన్‌మోహన్‌రెడ్డి, రన్‌మియా, రాము, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఖాజాకు నివాళి

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలోని కౌసర్ నగర్‌లో మంగళవారం ఖాజా భాయ్ 34వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులకు కబడ్డీ క్రీడలో ఖాజాభాయ్ స్ఫూర్తి నింపారన్నారు. జాతీయ క్రీడాకారులు జానీ, వెంకటేశ్వర్లు, బషీర్, ముస్తఫా, బాగ్దాద్, షఫీ, కొండలు, బసవయ్య, ఫిరోజ్, రఫీ పాల్గొన్నారు.

పేద కుటుంబానికి చేయూత

నేరేడుచర్ల : నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలో బొల్లెపల్లి వెంకమ్మ కుటుంబానికి మంగళవారం క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, దుస్తులను ఆ సంస్థ అధ్యక్షుడు సుంకరి క్రాంతికుమార్ అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు అరిబండి కిరణ్‌కుమార్, తాళ్లపల్లి రోశయ్య, కందిబండ హరిప్రసాద్, రామకృష్ణ, సురేష్ తదితరులు ఉన్నారు.